నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023 | WANAPARTHY | పేజీలు PAGES : 12




సగరుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## అద్భుత కట్టడాల సృష్టికర్తలు సగరులు

- ఘనంగా సగరుల ఆత్మీయ సమ్మేళనం
- 41రోజులు బీఆర్‌ఎస్ నాయకులు దీక్ష పూనాలి
- పదేండ్ల అభివృద్ధిని గడపగడపకూ వివరించాలి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వెల్టూరులో పల్లెబస చేసిన మంత్రి
- బీఆర్‌ఎస్‌లో చేరిన 80 మంది కాంగ్రెస్ నాయకులు
- ఎన్నికల ఖర్చుల నిమిత్తం మంత్రికి రూ.లక్ష విరాళం

అద్భుత కట్టడాలకు సృష్టికర్తలు సగరులేనని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మండలంలోని రాజ పేట గ్రామ సమీపంలో సోమవారం ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రీలు, సగరుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ఖిల్లాఘణపురం మండలంలోని గట్టుకాడిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు 41రోజులు దీక్ష పూని పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. పదేండ్ల అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. అలాగే వనపర్తి పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రికి ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.లక్ష చెక్కును బీఆర్‌ఎస్ జిల్లా అధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్ అందజేశారు. అనంతరం పెద్దమందడి మండలంలోని వెల్టూర్ గ్రామంలో రాత్రి పల్లెబస కార్యక్రమం నిర్వహించగా 80 మంది కాంగ్రెస్ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

-వనపర్తి/ ఖిల్లాఘణపురం/ పెద్దమందడి, అక్టోబర్ 16




వనపర్తి మెడికల్ కళాశాల

# విద్యాపర్తి.. వనపర్తి



విజయసంకేతం చూపిస్తున్న మెడికల్ విద్యార్థులు (ఫైల్)

- సాంకేతిక విద్యకు పునాది
- రాష్ట్ర రాజధానికి దీటుగా హయ్యర్ ఎడ్యుకేషన్
- మెడికల్, జేఎస్‌టీయూలతో కొత్త ఊపు
- ఊహించని విధంగా ఉన్నత విద్య
- భవిష్యత్ తరాలకు బంగారు బాటలు
- మంత్రి సింగిరెడ్డి చొరవ అభినందనీయం

వనపర్తి జిల్లా కేంద్రం సరస్వతీ నిలయంగా విరాజిల్లుతున్నది. కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని విద్యా హబ్‌గా దూసుకుపోతున్నది. అందుకు అనుగుణంగా ఇటీవలి కాలంలో మరికొన్ని విద్యా నిలయాలు వనపర్తికి రావడంతో కొత్తరూపు సంతరించుకున్నది. శాస్త్ర, సాంకేతిక, ఉన్నత విద్యలకు పెద్దపీట వేస్తూ భవిష్యత్ తరాలకు బంగారు బాటలు పడ్డాయి. సుదూర ప్రాంతాలకు వెళ్లలేక ఎందరో పేద విద్యార్థులు ఉన్నత విద్యలకు దూరమైన ఘటనలు కోకొల్లలు. నేడు రాష్ట్ర రాజధానికి దీటుగా వనపర్తిలో అన్ని రకాల ప్రభుత్వ విద్యాభ్యాసాలు అందుబాటులోకి రావడంతో కొత్త ఊపు కనిపిస్తున్నది.

-వనపర్తి ( నమస్తే తెలంగాణ ) అక్టోబర్ 16

IV

# జడ్చర్ల.. ప్రగతి ఖిల్లా

ఉమ్మడి పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న జడ్చర్ల నియోజకవర్గం నేడు ప్రగతికి ఖిల్లాగా మారింది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిధుల వరద పారించారు. రూ.కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో రూపురేఖలు మారాయి. రోడ్ల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ, పార్కుల ఏర్పాటుతో నూతన సొబగులు అద్దుకున్నది. రూ.30 కోట్లతో వంద పడకల వైద్యశాల, బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో అధునాతన పరికరాలు ఏర్పాటుచేయడంతో పేదలకు వైద్యం చేరువైంది. మినీట్యాంక్‌బండ్ వద్ద వాకింగ్ ట్రాక్, సేద తీరేందుకు కుర్చీలు, పిల్లల కోసం ఆటవస్తువులు సమకూర్చడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. పల్లెలు, పట్టణాల్లో మౌలిక వసతులు కల్పించారు. మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు సమకూర్చారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీఆర్‌ఎల్ఐలో భాగంగా నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్‌తో రైతులు, ప్రజల దశ మారనున్నది.

- జడ్చర్ల/జడ్చర్ల టౌన్, అక్టోబర్ 16

వివరాలు IVలో..

- అభివృద్ధికి కేరాఫ్‌గా మారిన నియోజకవర్గం
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో రూ.కోట్ల నిధులతో ప్రగతి పరుగులు
- రహదారుల విస్తరణతో తొలగిన ఇబ్బందులు
- దవాఖానలతో చేరువైన వైద్య సేవలు
- మినీట్యాంక్‌బండ్‌లు, పార్కులతో ఆహ్లాదకర వాతావరణం
- ‘ఉదండాపూర్’తో మారనున్న దశ
- ఫలించిన ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కృషి